## 27 నుంచి కంటి వైద్య శిబిరం

ప్రజాశక్తి - సామర్లకోట

సామర్లకోట శ్రీ భీమేశ్వర ఆలయం వద్ద ఈ నెల 27 నుంచి డిసెంబర్ 3 వరకూ ఉచిత కంటిపొర చికిత్స శిబిరం నిర్వహించనున్నట్లు ఆలయ ఇఒ బళ్ల నీలకంఠం, ధర్మకర్తల మండలి చైర్మన్ కంటే జగదీశ్ మోహన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీశంకర నేత్రాలయ కంటి వైద్యశాల, ఎర్నేని కుటుంబం, నటరాజ నాట్యాంజలి సంస్థల సహకారంతో ఈ నెల 27 నుంచి మార్చి 3వ తేదీ వరకూ భీమేశ్వరాలయం ఆధ్వర్యంలో ఈ శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పరీక్షల అనంతరం ఆపరేషన్‌లు అవరమైన వారికి డిసెంబర్ 1 నుంచి 5వ తేదీ వరకూ ఆపరేషన్లు నిర్వహిస్తామని తెలిపారు. ఈ శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# ఆర్ఎస్‌కెల్లో సేవలు పూజ్యం

- సలహాలు, సేవలు కరువు
- నిర్వీర్యం చేస్తున్న కూటమి సర్కారు

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

గ్రామీణ ప్రాంతాల్లో రైతులకు సూచనలు, పశు వైద్య సేవలు సక్రమంగా అందడం లేదు. గత ప్రభుత్వం పశు సేవలన్నీ గ్రామస్థాయిలోనే అందించాలనే లక్ష్యంతో రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసింది. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ సేవలకు స్వస్తి పలికారు. ఆర్‌బికెలను రైతు సేవా కేంద్రాలుగా పేరు మార్చారు తప్ప ఆచరణలో అన్నదాతలకు అక్కరకు రాకుండా పోతున్నాయి. మొక్కుబడిగా సిబ్బంది ఉన్నా రైతులకు సలహాలు, సేవలు అందించే వారు కరువయ్యారు. కూటమి సర్కారు వీటిని క్రమంగా నిర్వీర్యం చేస్తోందా అనే అనుమానాలు రైతుల నుంచి వ్యక్తం అవుతున్నాయి.

**రైతులకు అందని సేవలు**

కాకినాడ జిల్లాలో 408 ఆర్‌బికెల పరిధిలో 76,502 ఆవులు, 2,82,273 గేదెలు, 1,01,870 గొర్రెలు, 1,41,229 మేకలు ఉన్నాయి. ప్రతి రైతు సేవా కేంద్రంలో 108 రకాల మందులు అందుబాటులో ఉండాలి. ఏడాదిన్నర కాలంగా ఈ కేంద్రాలు వెలవెలబోతున్న పరిస్థితి నెలకొంది. ప్రస్తుతం ఈ కేంద్రాల్లో ఎటువంటి సదుపాయాలూ లేవు. శాస్త్రీయ సలహాలు, సూచనలు ఇచ్చే వారు కనిపించడం లేదు. ఆర్ఎస్‌కె కమిటీల ఏర్పాటు లేదు. దీంతో రైతులు సేవా కేంద్రాల ముఖం కూడా చూడని పరిస్థితి ఏర్పడింది.

**మందులు ఏవీ.?**

గత వైసిపి పాలనలో వీటిని ఏర్పాటు చేయడంతో కూటమి ప్రభుత్వం వీటిని నిర్వీర్యం చేసే కుట్రలు పన్నుతొందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రతి కేంద్రంలో రూ.5 వేల నుంచి రూ.10 వేల విలువైన మందులను అన్ని చోట్లా అందుబాటులో ఉంచారు. తద్వారా పాడి రైతులకు మేలు జరిగేది. ప్రస్తుతం ఏ ఆర్‌బికెలో చూసినా 10 రకాల మందులు కూడా అందుబాటులో ఉండడం లేదు. 108 రకాలకు గాను ఒకటి రెండు రకాలు మినహా మిగిలిన మందులేవీ అందుబాటులో ఉండడం లేదు. పశువులకు వేసే టీకాలు కూడా అందుబాటులో ఉండడం లేదు. ప్రభుత్వం నుంచి మందుల సరఫరా నిలిచిపోయిందని వైద్య సిబ్బంది తెలిపారు. పాడి రైతులకు ఉపయోగ పడే మందులు లేకపోవడంతో ప్రైవేటు దుకాణాల్లో కొనుగోలు చేసుకోవాల్సిన దుస్థితి ఏర్పడింది.

**కేంద్రాలకు అద్దె కష్టాలు**

కాకినాడ జిల్లాలో 414 సేవా కేంద్రాలు ఉండగా వీటిలో 141 అద్దె భవనాల్లో నడుస్తున్నాయి. కొన్ని నెలలుగా వీటికి ప్రభుత్వం అద్దె చెల్లించడం లేదు. ఈ కేంద్రాల ద్వారా విత్తనం మొదలు పంట అమ్మకం వరకూ సూచనలు, సలహాలు ఇచ్చేవి. పంట రుణాలు, బీమా, గిట్టుబాటు ధర కల్పించేలా రైతు భరోసా కేంద్రాలు పని చేసేవి. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ సేవలకు బ్రేక్ పడింది. రూ.2 వేల నుంచి రూ.4,500 వరకూ అద్దె చెల్లించేందుకు ఒప్పందం చేసుకున్నారు. మొదట్లో కొన్ని నెలలు అద్దె ఇచ్చినా నెలలు తరబడి చాలా చోట్ల బకాయిలు పెండింగ్‌లోనే ఉండి పోయాయని వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు.

**ఏర్పాటు కాని కమిటీలు**

కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత రైతు సేవా కేంద్రాల కమిటీలను ఏర్పాటు చేసి రైతులకు, పాడి రైతులకు ఉపయోగపడేలా సేవలను అందిస్తామని చెప్పుకొచ్చింది. కానీ నేటి వరకూ ఈ కమిటీలను నియమించలేదు. గతంలో రైతులకు అవసరమైన పనిముట్లు అందుబాటులో ఉంచేవారు. పవర్ టిల్లర్లు, ట్రాక్టర్లు, ఇతర వ్యవసాయ పనిముట్లను సబ్సిడీపై కొంతకాలం అందించారు. రైతులకు ఆధునిక వ్యవసాయ సలహాలు ఇచ్చే ప్రయత్నం చేసేవారు. క్రమం తప్పకుండా ప్రతి నెలా పొలంబడి కార్యక్రమాలను ఏర్పాటు చేసి సహాయపడే వారు. కానీ ఇప్పుడు అవేమీ అందుబాటులో లేకపోవడంతో పలువురు రైతులు నిరాశ చెందుతున్నారు. పేరుకే రైతు సేవా కేంద్రాలుగా ఉన్నప్పటికీ సేవలు ఏమాత్రం అందించకపోవడంతో రైతులు అటువైపు వెళ్ళలేని పరిస్థితి ఏర్పడింది. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రైతు సేవా కేంద్రాలను అభివద్ధి చేసి, సదుపాయాలు కల్పించి అందుబాటులోకి తీసుకురావాలని పలువురు కోరుకున్నారు.

**కేంద్రాల్లో సేవలు అందడం లేదు**

గ్రామీణ ప్రాంతాల్లో రైతులకు పలు సేవలు అందించడం కోసం ఆర్‌బికెలను గత ప్రభుత్వం ఏర్పాటు చేసింది. చాలా వరకూ మాకు సహాయపడేవి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతు సేవా కేంద్రాలుగా పేరు మార్పు చేశారు తప్ప పూర్తిస్థాయిలో సేవలు అందడం లేదు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి ఈ కేంద్రాల్లో సేవలను పునరుద్ధరించాలి.

**- శ్రీనివాసరెడ్డి, రైతు, రాపర్తి, పిఠాపురం మండలం**

కాకినాడలో కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న మెడికల్ రిప్స్

## లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలి

ప్రజాశక్తి-కాకినాడ

కాకినాడ కలెక్టరేట్ వద్ద సోమవారం నాలుగు లేబర్ కోడ్స్ అమలు రద్దు చేయాలని ధర్నా చేపట్టారు. ఎపిఎంఎస్ఆర్‌యు రాష్ట్ర కోశాధికారి దుంపల ప్రసాద్, కాకినాడ అధ్యక్షుడు అప్పలస్వామి, కార్యదర్శి వర్మ మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం కార్మికులను బానిసలుగా మార్చే విధంగా నాలుగు లేబర్ కోడ్స్‌ను అమలు చేయాలని జిఒ జారీ చేయడం దుర్మార్గమైన చర్య అన్నారు. తక్షణమే లేబర్ కోడ్స్ రద్దు చేసి కార్మిక చట్టాలను పటిష్ఠంగా అమలు చేయాలన్నారు. సేల్స్ ప్రమోషన్ యాక్ట్‌ను పటిష్ఠంగా అమలు చేయాలని కోరారు. ఈ లేబర్ కోడ్స్ అమల్లోకి వస్తే కార్మికులు తమ హక్కుల కోసం అడిగే పరిస్థితులు ఉండవని యజమానులకు ఈ కోర్స్ వల్ల లాభాలు చేకూరుతాయన్నారు. యాజమాన్యాల లాభాల కోసమే మోడీ ప్రభుత్వం లేబర్ కోడ్స్ తీసుకువచ్చిందన్నారు. లేబర్ కోడ్స్ రద్దు చేసే వరకు కార్మికుల పోరాటం ఆగదని స్పష్టం చేశారు. అనంతరం డిఆర్‌ఒకు వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్.రాజ్ కుమార్, నగర కన్వీనర్ మలకా వెంకటరమణ, కో కన్వీనర్ మేడిశెట్టి వెంకటరమణ, కె.అప్పారావు, నరేష్, చరణ్, ఎ.శ్రీనివాస్, ఎస్.స్వరూప్, టి.వాసు, కె.రామకష్ణ, ఉసాని, రమణ సతీష్, అంజిబాబు, శివ, రవితేజ, ప్రసాద్, కిషోర్, వి.శ్రీనివాస్, అచ్చిబాబు, విజయ్ పాల్గొన్నారు.

## గర్భిణి మృతిపై డిఎంహెచ్‌ఒ విచారణ

ప్రజాశక్తి-తాళ్లరేవు

ఇటీవల జిజిహెచ్‌లో మరణించిన గాడిమొగ పంచాయతీ చినవలసల గ్రామానికి చెందిన పెసింగి మల్లేశ్వరి ఘటనపై డిఎంహెచ్ఒ నరసింహ నాయక్ బృందం సోమవారం విచారణ చేపట్టారు. వైద్యం వికటించి మల్లేశ్వరి మరణించడంతో ప్రభుత్వం విచారణకు ఆదేశించింది. ఈ నేపథ్యంలో వైద్య బృందం విచారణ చేపట్టారు. కుటుంబ సభ్యుల నుంచి వివరాలు సేకరించారు. అనంతరం గాడిమొగ పిహెచ్‌సిలో వైద్యులు, సిబ్బందిని విచారించారు. డిఎంహెచ్ఒ నరసింహ నాయక్ విలేకరులతో మాట్లాడారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గర్భిణి మృతిపై విచారణ చేపట్టినట్టు ఆయన తెలిపారు. బాధ్యులైన వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. బాధిత కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. పంచాయతీ ఉపసర్పంచ్ కొక్కిలిగడ్డ లోకేష్, నాయకులు పెసింగి నాగబాబు మల్లేశ్వరి ఏకైక కుమార్తె భవిష్యత్తుకు ప్రభుత్వం భరోసా కల్పించాలని అధికారులను కోరారు. ఈ విచారణలో డిఐఒ డాక్టర్ సుబ్బరాజు, గాడిమొగ వైద్యాధికారి ఎన్.శ్యామల, వైద్యులు ఈశ్వర్, సిబ్బంది బొడ్డు కుమార్ పాల్గొన్నారు.

కుటుంబ సభ్యులను విచారిస్తున్న డిఎంహెచ్‌ఒ

## టిటి జాతీయ పోటీలకు శ్రీప్రకాష్ విద్యార్థులు

ప్రజాశక్తి - పెద్దాపురం

శ్రీ ప్రకాష్ సినర్జీ టేబుల్ టెన్నిస్ అకాడమీలో శిక్షణ పొందుతున్న విద్యార్థులు జాతీయస్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలకు ఎంపికయ్యారని స్కూల్ డైరెక్టర్ సిహెచ్.విజయప్రకాష్ తెలిపారు. విశాఖపట్నంలోని గీతం కాలేజీలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి టేబుల్ టెన్నిస్ పోటీల్లో పాల్గొన్న తమ స్కూల్ విద్యార్థులు 15 రజత పతకాలు సాధించారన్నారు. ప్రతిభ కనబరిచిన ముపర్ణాదాస్, టి.సుదీక్ష, ఎం.శాంతి జ్యోతి, డి.గీతాంజలి ఎంపికయ్యారన్నారు. విద్యార్థులను, వారికి శిక్షణ ఇచ్చిన కోచ్‌లు వేణు, శ్రీరామ్, సుబ్రహ్మణ్యంను, అకాడమీ డైరెక్టర్ సిహెచ్.విజయ్ ప్రకాష్ అభినందించారు.

ఎంపికైన విద్యార్థులను అభినందిస్తున్న విజయ ప్రకాష్

సమావేశంలో మాట్లాడుతున్న ఎంఎల్ఎ నెహ్రూ

## 224 జంటలకు 'పెళ్లి కానుక' అందజేత

ప్రజాశక్తి - జగ్గంపేట

నియోజకవర్గంలోని 224 నూతన జంటలకు జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా సోమవారం పెళ్లి కానుకను అందజేశారు. స్థానిక కాపు సామాజిక భవనం వద్ద అటవీ శాఖ కార్పొరేషన్ చైర్మన్ సుజయ్ కృష్ణ రంగారావు, ఎంఎల్‌సి పేరాబత్తుల రాజశేఖర్, ఎంఎల్ఎ జ్యోతుల నెహ్రూ ఒక్కొక్క జంటకు రూ.20 వేల చొప్పున రూ.44. 80 లక్షల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా రంగారావు మాట్లాడుతూ ఫౌండేషన్ ద్వారా విద్య, వైద్యానికి అందిస్తున్న సేవలను ప్రశంసించారు. యువతకు ఉద్యోగ అవకాశాలు కల్గించేందుకు ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు చేసేందుకు తాను సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఫౌండేషన్‌కు సహకరించిన కోర్పు సాయితేజ దంపతులను ఘనంగా సన్మానించారు. టిడిపి జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్, ఫౌండేషన్ చైర్మన్ జ్యోతుల మణి, నవీన్ సతీమణి లక్ష్మీ దేవి, మార్కెట్ కమిటీ చైర్మన్ అడపా భరత్ పాల్గొన్నారు.

దగ్ధమైన ధాన్యాన్ని చూపిస్తున్న రైతు శివశంకర్

## అగ్నిప్రమాదంలో వరి కుప్ప దగ్ధం

ప్రజాశక్తి-తాళ్లరేవు

మండలంలోని తాళ్లరేవు పంచాయతీ రెడ్డి వారి పేటలో సోమవారం అగ్ని ప్రమాదంలో కౌలు రైతు చోడి శివశంకర్‌కు చెందిన వరికుప్ప దగ్ధమయ్యింది. వరి కోసి చేను గట్టున కుప్పగా వేశారు. ఉదయాన్నే నిప్పంటుకుని వరికుప్ప దగ్ధమైంది. చేను గట్టున ఉన్న విద్యుత్ స్తంభంపైన షార్ట్ సర్క్యూట్‌తో కాలిపోయి వరి కుప్పపై పడటం వల్ల ఈ ప్రమాదం జరిగిందని శివశంకర్ తెలిపారు. పంటంతా కాలి బూడిద కావడంతో తీవ్రంగా నష్టపోయానని రైతు ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి నాయకులు వాసంశెట్టి శ్రీనివాస్, రోళ్ల చక్రవర్తి, వాకపల్లి చిరంజీవి, కుడుపూడి దుర్గాప్రసాద్, వడ్డి విజయ్ కుమార్, మత్తుర్తి మణికంఠ, బండారు దొరబాబు పరామర్శించారు.

## ట్రాఫిక్ సిగ్నల్‌ను పునరుద్ధరించాలి

ప్రజాశక్తి-కాకినాడ రూరల్

సర్పవరం జంక్షన్ ట్రాఫిక్ సిగ్నల్ పాయింట్‌ను వెంటనే పునరుద్ధరించాలని సిపిఎం రూరల్ మండల కార్యదర్శి తిరుమలశెట్టి నాగేశ్వరరావు, తొట్టిపూడి రాజా డిమాండ్ చేశారు. జిల్లా ముఖ ద్వారంగా ఉన్న సర్పవరం జంక్షన్ సెంటర్లో ట్రాఫిక్ సిగ్నల్స్ పని చేయకపోవడం వల్ల ఉదయం, సాయంత్రం ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. సర్పవరం జంక్షన్, నాగమల్లితోట జంక్షన్, భానుగుడి జంక్షన్ సెంటర్లో ముఖ్యమైన ఏరియాలో ట్రాఫిక్ సిగ్నల్స్ ఉన్న పని చేయకపోవడం వల్ల ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు.

## యుటిఎఫ్ పట్టణ కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి - పెద్దాపురం

యుటిఎఫ్ పట్టణ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా ఎస్.సత్యవేణి, జి.వెంకటరావు ఎంపికయ్యారు. సోమవారం స్థానిక సాగర్ మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి బి.నూకరాజు అధ్యక్షతన కౌన్సిల్ సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షునిగా ఎం.శివప్రసాద్, ఉపాధ్యక్షులుగా జివివి.సత్యనారాయణ, సిహెచ్.ఝాన్సీబాయ్, కోశాధికారిగా వి.జయరాజు, కార్యదర్శులుగా కెఎస్.శంకర్రావు, వి.మధు కుమార్, వి.శాంతకుమారి, ఆర్.గణేష్, ఆర్.రాజేష్, కె.రాజా, సిహెచ్.దుర్గా కిరణ్, జిల్లా కౌన్సిలర్స్‌గా పి.చిన్నారావు, పి.బాపూజీ ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. ఈ సమావేశంలో పెండింగ్‌లో ఉన్న డిఎలు ఇవ్వాలని, వెంటనే పిఆర్‌సి నియామకం చేపట్టాలని, మధ్యంతర భృతిని వెంటనే చెల్లించాలని, ఉపాధ్యాయులపై యాప్‌ల భారాన్ని తగ్గించి విద్యార్థులకు తగు న్యాయం చేయాలని తీర్మానించారు. ఈ సమావేశంలో యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి నగేష్, గౌరవాధ్యక్షులు ఎంవి.సాయిరాం, రాష్ట్ర నాయకులు జి.ప్రభాకర్ వర్మ, జిల్లా కార్యదర్శి పివివి పాల్గొన్నారు.

నూతనంగా ఎన్నికైన యుటిఎఫ్ కార్యవర్గ సభ్యులు

## అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణపై ఆగ్రహం

ప్రజాశక్తి - సామర్లకోట

అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణపై ఐసిడిఎస్ పీడీ సిహెచ్.లక్ష్మి ఆగ్రహం వ్యక్తం చేశారు. సామర్లకోట, పెద్దాపురంలోని పలు కేంద్రాలను సోమవారం ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. సామర్లకోట అంబేద్కర్ కాలనీలో 1, 2 కేంద్రాలతో పాటు పెద్దాపురం శంకరయ్య పేటలోని కేంద్రంలో ఆమె తనిఖీ చేశారు. కేంద్రాల్లో పిల్లల హాజరు సరైన పద్ధతిలో లేకపోవడం, లబ్ధిదారులకు అందించాల్సిన పోషకాహార పంపిణీలో జాప్యాన్ని ఆమె గమనించారు. కేంద్రాలను నిర్వహణపై ఆమె అసంతృప్తి వ్యక్తం చేశారు. సిడిపిఒ జి.ఉష, సూపర్వైజర్లకు పలు సూచనలు చేశారు.

అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఐసిడిఎస్ పీడీ లక్ష్మి

సమావేశంలో మాట్లాడుతున్న ఆర్‌డిఒ శ్రీరమణి

## స్కానింగ్ సెంటర్లపై నిరంతర నిఘా

ప్రజాశక్తి - పెద్దాపురం

డివిజన్ పరిధిలో స్కానింగ్ సెంటర్లపై నిరంతరాయంగా డెకాయ్ ఆపరేషన్లు, ఆకస్మిక తనిఖీలు నిర్వహించి నిఘా ఉంచాలని ఆర్‌డి కె.శ్రీరమణి ఆదేశించారు. సోమవారం స్థానిక ఆర్‌డిఒ కార్యాలయంలో వైద్య ఆరోగ్యశాఖ, రెవెన్యూ, లీగల్, స్త్రీ శిశు సంక్షేమం, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. గుర్తింపు పొందిన 41 స్కానింగ్ సెంటర్లపై నిఘా పెట్టాలన్నారు. జులైలో డివిజన్ పరిధిలో 6 డేకాయ్ ఆపరేషన్లు నిర్వహించారన్నారు. డివిజన్‌లో అల్ట్రా సౌండ్ స్కానింగ్ ప్రక్రియ, పిండ లింగ నిర్ధారణ దుర్వినియోగం జరగకుండా చూడాలన్నారు. భ్రూణ హత్యలను నివారించడంతోపాటు లింగ నిష్పత్తి తక్కువగా ఉన్న ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. పరీక్షలను దుర్వినియోగం చేస్తే వారికి మూడేళ్ల జైలు శిక్ష, రూ.పదివేల జరిమానాతోపాటు స్కానింగ్ సెంటర్లను సీజ్ చేస్తారన్నారు. ఈ సమావేశంలో డాక్టర్ ఎన్.ప్రశాంతి, పళ్ల వాసవి, కందుల వెంకటాచలం పాల్గొన్నారు.

ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో కొలువుదీరిన ఉపాధ్యాయులు

## ప్రాథమిక పాఠశాలకు 10 మంది టీచర్లు

ప్రజాశక్తి -యు.కొత్తపల్లి

కోనపాపపేట ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో ప్రభుత్వం 10 మంది ఉపాధ్యాయులను నియమించిందని పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ మైలపల్లి రాజు తెలిపారు. ప్రతి తరగతికీ ఒక ఉపాధ్యాయుని నియమిస్తూ ఈ సంవత్సరం ఆదర్శ పాఠశాలలను ప్రారంభించినట్టు తెలిపారు. కోనపాపపేట ప్రాథమిక ఆదర్శ పాఠశాలలో 236 మంది విద్యార్థులతో నియోజకవర్గంలోనే అత్యధిక నమోదు కలిగిన పాఠశాలగా గుర్తింపు పొందిందని తెలిపారు. పాఠశాలకు పిఎస్‌హెచ్‌ఎం పోస్టును మంజూరు చేసి ఆంగ్ల ఉపాధ్యాయని నియమించినట్టు తెలిపారు.




## పలుచోట్ల 'రైతన్నా మీకోసం'

**సోమవారం పలుచోట్ల 'రైతన్నా మీకోసం' కార్యక్రమాలు నిర్వహించారు. ప్రజాప్రతినిధులు అధికారులు పాల్గొని రైతులకు అవగాహన కల్పించారు.**

ప్రజాశక్తి - యంత్రాంగం

**జగ్గంపేట** మండలం ఇర్రిపాకలో ఎంఎల్ఎ జ్యోతుల నెహ్రూ కార్యక్రమాన్ని ప్రారంభించారు. రైతులకు అవగాహన కల్పించేందుకు వ్యవసాయశాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎడిఎ గరిమెళ్ల శ్రీనివాస్, ఎఒ నరసింహం, శ్యామ్, సందీప్ పాల్గొన్నారు. రామవరంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి టి.వీర సిరిల్,ఉద్యానవన శాఖ అధికారి శ్రీవల్లి, రాకేష్, టిడిపి నాయకులు అడబాల వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

**సామర్లకోట** మాధవపట్నంలో ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. పంచ సూత్రాలపై కరపత్రాలను రైతుల ఇళ్లకు వెళ్లి ఎంఎల్ఎ చినరాజప్ప పంపిణీ చేశారు. నిమ్మకాయల రంగనాగ్, ఎడిఎ కె.దుర్గాలక్ష్మి, ఎఒ వంగపండు మురళీధర్, వెంకటేష్ బాబు, నూనె రామారావు, పెంకే రామకృష్ణ, పిల్లి శ్రీను, టి.సత్యనారాయణ, విఆర్‌లు నాగేశ్వరరావు, సాయిరెడ్డి, విఎఎ జి.శ్రీలక్ష్మీ దుర్గ, వెటర్నరీ అసిస్టెంట్ కాశి, భూతి ఇన్‌ఛార్జి పాల్గొన్నారు.

ఉప్పు వారి వ్యవసాయ పొలాల ప్రాంతంలో వ్యవసాయ కమిటీ ఛైర్పర్సన్ అందుగుల మణికుమారి సదస్సు నిర్వహించారు. టిడిపి నాయకులు అందుగుల జార్జ్ చక్రవర్తి, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ భవనారాయణ విఆర్‌ఒ నల్లజర్ల మురళీకృష్ణ, విఎఎ సుజాత పాల్గొన్నారు.

**ఏలేశ్వరం** ఉద్యానవన అధికారి టివి.సిరిల్ యర్రవరంలో ఎఒ ఎ.రాజేష్, ఉద్యానవన అధికారి కె.దివ్యశ్రీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడారు. డిప్యూటీ ఎంపిడిఒ రామరాజు వర్మ, కూటమి నాయకులు బస ప్రసాద్, మైరాల కనకారావు, రైతులు ఉన్నారు.

**తాళ్లరేవులో** తాళ్లరేవు మాజీ సర్పంచ్ వాసంశెట్టి శ్రీనివాస్ ఆధ్వర్యాన పంట పొలాల్లో పర్యటించి రైతులతో మాట్లాడారు. కరపత్రాలు అందజేశారు. పి.మల్లవరంలో టిడిపి మండల అధ్యక్షుడు ధూళిపూడి వెంకటరమణ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉంగరాల వెంకటేశ్వరరావు, సిబ్బంది అజయ్, కూటమి నాయకులు రోళ్ల చక్రవర్తి, వాకపల్లి చిరంజీవి, కుడుపూడి దుర్గా ప్రసాద్, వడ్డి విజయకుమార్, మణికంత, బండారు దొరబాబు, సతీష్ పాల్గొన్నారు.

**గొల్లప్రోలు** వ్యవసాయ శాఖ అధికారి కెవివి.సత్యనారాయణ చేబ్రోలు, దుర్గాడలో ఇంటింటా సర్వే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు రాజు, శ్రీనివాస్, జనసేన నాయకులు పంపన సూర్య చంద్రరావు, గంగా ఈశ్వరుడు పాల్గొన్నారు.

జగ్గంపేటలో కరపత్రాలు పంచుతున్న అధికారులు

సామర్లకోటలో కరపత్రాలు పంచుతున్న ఎంఎల్ఎ చినరాజప్ప

## ఒకేషనల్ విద్యను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి - సామర్లకోట

పిఎంశ్రీ పాఠశాలల్లో అందు బాటులో ఉన్న ఒకేషనల్ విద్యను సద్వినియోగం చేసుకోవాలని పిఎంశ్రీ బచ్చు ఫౌండేషన్ మున్సిపల్ హైస్కూల్ అయోధ్యరామపురం హెచ్‌ఎం తోటకూర సాయి రామకృష్ణ పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం 6 నుంచి 9వ తరగతి విద్యార్థులందరికీ ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేసిన ప్రి ఒకేషనల్ కోర్సు మెటీరియల్‌ను ఆయన విద్యార్థులకు అందజేశారు. ఈ ఏడాది తన స్కూల్లో చదువుతున్న పదో తరగతి విద్యార్థులకు ఒకేషనల్ విద్యపై కూడా పబ్లిక్ పరీక్ష ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం ఒకేషనల్ ఫ్యాకల్టీని కూడా నియమించినదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒకేషనల్ ఎడ్యుకేషన్ ఫ్యాకల్టీ జి.జ్యోతి, జి.ఆదిత్య పాల్గొన్నారు.




విద్యార్థులకు మెటీరియల్ పంపిణీ చేస్తున్న ప్రతినిధులు

# నేరాలు ఘోరాలు

## గాయపడిన వ్యక్తి మృతి

ప్రజాశక్తి-గొల్లప్రోలు

రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి సోమవారం మృతి చెందాడు. ఆదివారం జాతీయ రహదారి టోల్గేట్ సమీపంలో వై.జంక్షన్ వద్ద ఆర్‌టిసి బస్సు బైకును ఢీకొన్న సంఘటనలో బైకు నడుపుతున్న వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందగా వెనక కూర్చున్న పిఠాపురం మండలం జగ్గయ్య చెరువుకు చెందిన గంధం శ్రీను (40)ను కాకినాడ జిజిహెచ్‌కు తరలించారు. చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి సోమవారం మృతి చెందాడు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఎన్.రామకృష్ణ తెలిపారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల నమోదు

ప్రజాశక్తి - ఆత్రేయపురం

మద్యం తాగి వాహనాలు నడుపుతున్న ఇద్దరు వ్యక్తులపై పోలీసులు డ్రంకన్ డ్రైవ్ కేసులు నమోదు చేశారు. సోమవారం స్థానిక రేవులో ఎస్ఐ ఎస్.రాము వాహన తనిఖీల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ తనిఖీల్లో మద్యం తాగి డ్రైవింగ్ చేస్తున్న ఇద్దరిని గుర్తించి వారిపై కేసులు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

సమావేశంలో మాట్లాడుతున్న రత్నప్రసాద్

## రోడ్ల మరమ్మతులపై హర్షం

ప్రజాశక్తి కాకినాడ రూరల్

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న రోడ్లకు, ముఖ్యంగా సర్పవరం జంక్షన్ నుండి అచ్చంపేట జంక్షన్ వరకు గల ప్రధాన రహదారిపై ఏర్పడిన గుంతలకు శాశ్వత పరిష్కారం లభించింది. కాకినాడ రూరల్ పంతం నానాజీ తీసుకున్న ప్రత్యేక శ్రద్ధ కారణంగా యుద్ధ ప్రాతిపదికన తారుతో మరమ్మతులు చేపట్టడంపై మాజీ సర్పంచ్ అడబాల రత్నప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు. రమణయ్యపేటలో సోమవారం నిర్వహించిన ఒక కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అడబాల మాట్లాడుతూ, వర్షాల కారణంగా సర్పవరం జంక్షన్ నుంచి అచ్చంపేట జంక్షన్ వరకూ ఉన్న రోడ్డుపై అనేక చోట్ల పెద్ద గుంతలు ఏర్పడి, నిత్యం వందలాది వాహనాలు ప్రయాణించే ఈ ప్రధాన రహదారి అత్యంత ప్రమాదకరంగా మారిందని తెలిపారు. ఈ సమస్యను దృష్టిలో ఉంచుకుని, ఎంఎల్ఎ పంతం నానాజీ గుంతలు పడిన రోడ్ల మరమ్మతుల అవసరాన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే నిధుల కొరత ఉన్నప్పటికీ, రూ.861 కోట్లతో రహదారుల మరమ్మతులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టిందని ఆయన గుర్తు చేశారు.

## బాలికల రక్షణకు చర్యలు తప్పనిసరి

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

మహిళలపై హింసను అరికట్టాలని, బాలికల రక్షణకు తప్పనిసరిగా చర్యలు తీసుకోవాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు దైవకృప అన్నారు. సోమవారం మండలంలోని జనిపెల్ల హైస్కూల్‌లో ఐద్వా ఆధ్వర్యంలో అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశవ్యాప్తంగా మహిళలపై హింస పెరుగుతుందని, దీన్ని అరికట్టడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం చెందుతున్నాయని ఆవేదన వ్యక్తం చెందారు. బాలికల రక్షణకు కఠినమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కమిటీ సభ్యురాలు బి.భువనేశ్వరి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఫౌండేషన్ పాఠశాలల పరిశీలన

ప్రజాశక్తి - ఆత్రేయపురం

మండలంలోని ర్యాలి ప్రాథమిక ఫౌండేషన్ పాఠశాల డైట్ లెక్చరర్ ఎల్.చూడామణి సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థుల గుణాత్మక విద్యకు ప్రత్యేకంగా రూపొందించిన జిఎఫ్ఎల్ఎన్ పరీక్ష విధానాన్ని పరిశీలించారు అనంతరం ఒకటి, రెండు తరగతులు విద్యార్థులు గార్డెన్‌లో సేంద్రియ ఎరువులతో పెంచుతున్న కూరగాయల మొక్కలను పరిశీలించి చిన్నారులను ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం ప్రకృతితో అనుసంధానం చేస్తూ విలువలతో కూడిన విద్యా బోధన చేస్తున్న ఉపాధ్యాయుడు శ్యామ్‌కుమార్‌ను ఆమె అభినందించారు. అనంతరం డైట్ విద్యార్థి నరుకుల జ్ఞానశ్రీ నీలవేణి పాల్గొని విద్యార్థులకు ఆన్‌లైన్‌లో పరీక్షలు నిర్వహించారు.

కళ్లజోళ్లు అందజేస్తున్న నిర్వాహకులు

## కళ్లజోళ్ల అందజేత

ప్రజాశక్తి - ఆలమూరు

మండలంలోని బడుగు వానిలంకలో ఉమెన్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అవసరమైన ప్రజలకు కళ్లజోళు అందజేశారు. ట్రస్ట్ ఛైర్మన్, ఎజిపి బూసి విద్యప్రసన్న నేతృత్వంలో సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు ఈదల సత్తిబాబు, సత్యం స్టడీ సర్కిల్ అధినేత బూసి విద్యాసాగర్ పాల్గొని ట్రస్ట్ చేస్తున్న సేవలను కొనియాడారు. గతంలో నిర్వహించిన కంటి పరీక్షలలో దృష్టి లోపాలున్న సుమారు 73 మంది రోగులకు కళ్ళజోళ్లు అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ ఛైర్మన్ విద్య ప్రసన్న మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు ఆరోగ్య సేవలు చేరేలా చేయడం ట్రస్ట్ ముఖ్య లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు ఈదల నల్లబాబు, వడ్డి దొరయ్యనాయుడు, బోడపాటి మారుతి, పాలూరి గోవిందు, గట్టి సుబ్రహ్మణ్యం, ముప్పిరి వెర్రియ్య, దిడ్డి రాము, ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

# కాకినాడలో సినీ తారల సందడి

ప్రజాశక్తి- కాకినాడ

పలువురు తెలుగు చలనచిత్ర నటులు సోమవారం కాకినాడలో సందడి చేశారు. ప్రముఖ వస్త్ర వ్యాపార సంస్థ లక్ష్మీ షాపింగ్ మాల్ కాకినాడలో తన 14వ షోరూంను సినీ తారలు ప్రియాంక మోహన్ (ఒజి ఫేం), హాస్య నటుడు ఆది, నటి అనసూయ, సిటీ ఎంఎల్ఎ వనమాడి కొండబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నమ్మకమైన నాణ్యతతో పాటు బడ్జెట్ ధరల్లో ఉత్తమ సేవలను, వస్త్రాలనూ అందించడంలో ఇదొక మైలురాయి అన్నారు.

షోరూమ్‌లో చీరలు ప్రదర్శిస్తున్న అనసూయ

షోరూమ్‌లో మాట్లాడుతున్న ఎంఎల్ఎ కొండబాబు

యాజమాన్య ప్రతినిధులు శ్రీను, రత్తయ్య, స్వామి మాట్లాడుతూ 4 ఫ్లోర్లలో ముస్తాబైన షాపింగ్ మాల్, కాకినాడ ప్రజల ఫ్యాషన్, జీవనశైలిని మార్చబోతోందన్నారు.

అర్జీలు స్వీకరిస్తున్న పీడీ వసంతమాధవి

## పాడా పిజిఆర్ఎస్‌కు 43 అర్జీలు

ప్రజాశక్తి-పిఠాపురం

పట్టణంలోని స్థానిక పిఠాపురం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ (పాడా) కార్యాలయంలో పీడీ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన పిజిఆర్ఎస్ కార్యక్రమంలో ఎపిడి పి.వసంతమాధవి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో వివిధ అంశాలపై 43 అర్జీలు అందాయని, వాటిని పరిశీలించి పరిష్కారానికి కృషి చేయాలని అధికారులను ఆదేశించారు.

**వార్డుల్లో సమస్యలు పరిష్కరించాలని వినతి**

స్థానిక 2, 3, 4 వార్డులోని సమస్యలు పరిష్కరించాలని ఆయా వార్డు సమస్యలు పోరాట కమిటీ ఆధ్వర్యంలో సోమవారం పిజిఆర్ఎస్‌లో వినతిపత్రం అందజేశారు. పోరాట కమిటీ కన్వీనర్ కరణం విశ్వనాథం మాట్లాడారు. సభ్యులు గౌతు రామారావు, గౌతు రవి, రవి పాల్గొన్నారు.

ప్రథమ చికిత్సపై అవగాహన కల్పిస్తున్న సిబ్బంది

## ప్రథమ చికిత్సపై నైపుణ్యం ఉండాలి

ప్రజాశక్తి-ఏలేశ్వరం

ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారిని కాపాడేందుకు విద్యార్థులు ప్రాథమిక చికిత్సపై నైపుణ్యం కలిగి ఉండాలని డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి.సునీత పిలుపునిచ్చారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆరు రోజులపాటు నిర్వహించే ఫస్ట్ ఎయిడ్ శిక్షణా తరగతులను సోమవారం ఆమె ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ఈ శిక్షణ ద్వారా కట్లు కట్టడం, రక్తం పోకుండా ఆపడం, ఊపిరి ఆడనప్పుడు కృత్రిమ శ్వాస అందించడం, మంటల్లో చిక్కుకున్న, ప్రమాదాలు పాలైన, పాము కాటుకు గురైన, ఉరేసుకున్న వ్యక్తి, ఆయాస పడుతున్న వారికి ప్రాథమిక చికిత్స చేయడంపై విద్యార్థులకు శిక్షణ ఇస్తామన్నారు. 30 మంది విద్యార్థులను ఒక్కో గ్రూపుగా విభజించి వారికి ఆరు రోజులు పాటు శిక్షణ ఇచ్చే విధంగా కాకినాడ రెడ్‌క్రాస్, ఎన్ఎస్ఎస్, రెడ్ రిబ్బన్ క్లబ్ ఆధ్వర్యంలో ఈ శిక్షణా శిబిరాలు నిర్వహిస్తున్నట్లు కళాశాల ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ డాక్టర్ ప్రయాగమూర్తి ప్రగడ తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది శిక్షణ నిర్వాహకులు ఉన్నారు.

## సత్యదేవుని ఆదాయం రూ.21.75 కోట్లు

ప్రజాశక్తి-శంఖవరం

అన్నవరం సత్యదేవునికి కార్తీక మాసంలో రూ.21,75,95,167 ఆదాయం లభించినట్లు దేవస్థానం ఇఒ వేల సుబ్బారావు అన్నారు. సోమవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సత్య దేవునికి విభాగాల వారీగా వచ్చిన ఆదాయం వివరాలు వెల్లడించారు. వ్రతాల ద్వారా రూ.7.81 కోట్లు, హుండీల ద్వారా రూ.3.51 కోట్లు, ప్రసాదం విక్రయాల ద్వారా రూ.4.57 కోట్లు, వసతి గదుల ద్వారా రూ.1.23 కోట్లు ఇతర విభాగాల ద్వారా ఈ ఆదాయం లభించినట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో రామకృష్ణ, నూకరత్నం, వి.సత్యనారాయణ, పిఆర్ఓ ఎ.ప్రసాదు ఎపిఆర్ఓ గణపతి తదితరులు పాల్గొన్నారు

## భూమి ఆన్‌లైన్ సమస్యపై ఫిర్యాదు

ప్రజాశక్తి-గండేపల్లి

ఎన్‌టి.రాజపురానికి చెందిన దొంగల రామ్‌ప్రసాద్ భూమి ఆన్‌లైన్ సమస్యపై సోమవారం పిజిఆర్ఎస్‌లో ఫిర్యాదు చేశారు. ఆయన గతంలో 50 సెంట్ల భూమి కొనుగోలు చేసి 2023లో రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. రీ సర్వే అనంతరం ఆ భూమికి సంబంధించి వేరే వ్యక్తి పేరుతో ఆన్‌లైన్‌లో చూపిస్తుండడంపై విఆర్ఓ అప్పారావు, రెవెన్యూ అధికారులకు తెలిపినా పట్టించుకోలేదని వాపోయారు. సోమవారం సొసైటీ మాజీ అధ్యక్షుడు పరిమి బాబు దీనిపై పిజిఆర్ఎస్‌లో ఫిర్యాదు చేయడగా తహశీల్దారు సానుకూలంగా స్పందించారు.

ఆర్థిక సాయం అందిస్తున్న ముదునూరి మురళీ కృష్ణంరాజు

## పలువురికి ముదునూరి పరామర్శ

ప్రజాశక్తి-ప్రత్తిపాడు

మండలంలో ధర్మవరం, ప్రత్తిపాడు గ్రామాల్లో ఎంఎంఆర్ ట్రస్ట్ ఛైర్మన్, వైసిపి నరసాపురం పార్లమెంట్ పరిశీలకుడు ముదునూరి మురళీకృష్ణంరాజు పలువురు బాధిత కుటుంబాలను పరామర్శించారు. ధర్మవరంలో బుల్లి నూకరాజు తల్లి ఇటీవల మరణించగా ఆ కుటుంబాన్ని పరామర్శించారు. ప్రత్తిపాడులో గోరత లక్ష్మి, గనిశెట్టి తాతీలు అనారోగ్యం బారిన పడడంతో కుటుంబ సభ్యులను కృష్ణంరాజు పరామర్శించారు. ఒక్కో కుటుంబానికి రూ.5 వేల చొప్పున ఆర్థిక సాయం అందజేశారు. ఎంపిపి గోళ్ల కాంతిసుధాకర్, ఎంపిటిసి సింద్రపు భాస్కర రావు, తాళ్లపూడి బుజ్జి, నానిపల్లి చంటి, కోలా తాతబాబు పాల్గొన్నారు.

## 'మాజీ మంత్రివి మతిస్థిమితం లేని వ్యాఖ్యలు'

ప్రజాశక్తి - రామచంద్రపురం

మాజీ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణవి మతిస్థిమితం లేకుండా వ్యాఖ్యలు చేస్తూ ప్రజలను పక్కదారి పట్టిస్తున్నారని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. సోమవారం మంత్రి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. మాజీ మంత్రి వేణుగోపాలకృష్ణ బిసి సంక్షేమ శాఖ మంత్రిగా ఉండగా తీసుకొచ్చిన మెమోలో 'గౌడ' అని రాసి 'శెట్టిబలిజ'ను ఉపకులంగా చూపారన్నారు. తన హయాంలో జరిగినా తెలియదు అని చెప్పడం సిగ్గు చేటన్నారు. వైసిపి ఐదేళ్ల పాలనలో గీత కులాలకు ఏం చేశారో చెప్పాలన్నారు.

## అన్న క్యాంటీన్‌లో పేదలకు అన్నదానం

ప్రజాశక్తి - జగ్గంపేట

స్థానిక ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద సోమవారం నిర్వహించిన అన్న క్యాంటీన్‌లో పేదలకు అన్నదానం చేశారు. గోకవరం గుబ్బలమ్మ అమ్మవారి దేవస్థానం వైస్ ఛైర్మన్ గండ్రెడ్డి సన్యాసిరావు సాయంతో నిర్వహించిన ఈ అన్న క్యాంటీన్‌ను ఎంఎల్ఎ జ్యోతుల నెహ్రూ ప్రారంభించారు. పేదలకు ఆహారం వడ్డించారు. ఈ కార్యక్రమంలో గండ్రెడ్డి సాయిరాం, గండ్రెడ్డి వీర మణికంఠ, టిడిపి నాయకులు ఎస్‌విఎస్.అప్పలరాజు, జీను మణిబాబు, పోతుల మోహనరావు, దేవరపల్లి మూర్తి, బద్ది సురేష్, సాంబత్తుల చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు ఆహారం వడ్డిస్తున్న ఎంఎల్ఎ నెహ్రూ

## లాంగ్ జంప్‌లో సంపర విద్యార్థి ప్రతిభ

ప్రజాశక్తి-పెదపూడి

రాష్ట్ర స్థాయి లాంగ్ జంప్ పోటీల్లో తమ విద్యార్థి ఉత్తమ ప్రతిభతో తృతీయస్థానంలో విజయం సాధించాడని సంపర జెడ్‌పి ఉన్నత పాఠశాల హెచ్ఎం ఎంఎస్ఎస్ఎ.మూర్తి తెలిపారు. ఆయన సోమవారం సంపరలో మాట్లాడుతూ ఇటీవల గుంటూరు జిల్లా వినుకొండలో రాష్ట్ర స్థాయి ఎసిఎఫ్ అథ్లెటిక్ పోటీలు జరిగాయన్నారు. ఆ పోటీల్లో అండర్-17 విభాగంలో పదో తరగతి చదువుతున్న సిరిశెట్టి సూర్యనారాయణ ఉత్తమ ప్రతిభతో 5.82 మీటర్ల లాంగ్ జంప్ చేసి రాష్ట్ర స్థాయిలో తృతీయ స్థానంలో కాంస్య పతకం సాధించాడన్నారు. విద్యార్థిని టిడిపి మండల అధ్యక్షుడు తిబిరిశెట్టి గణేష్, గ్రామ సర్పంచ్ అద్దంకి మాచరమ్మ, గ్రామ పెద్దలు తదితరులు అభినందించారు.

దస్త్రాలు అందజేస్తున్న నాయకులు

## 11 వేల సంతకాల దస్త్రాల అందజేత

ప్రజాశక్తి-రౌతులపూడి

ప్రభుత్వం మెడికల్ కాలేజీలను ప్రయివేటీకరించడాన్ని నిరసిస్తూ వైసిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన కోటి సంతకాల కార్యక్రమంలో భాగంగా రౌతులపూడి మండల వ్యాప్తంగా ఆ పార్టీ నేతలు 11 వేల మంది నుంచి సంతకాల సేకరణ చేపట్టారు. పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి ముద్రగడ గిరికి సోమవారం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వాసిరెడ్డి జమీలు, జెడ్‌పిటిసి గొల్లు లక్ష్మణమూర్తి, వైసిపి మండల అధ్యక్షుడు చింతకాయల సత్యనారాయణ, సర్పంచ్ శ్రీను, వాసిరెడ్డి భాస్కర్‌బాబు, కాకి నాని, గొల్లు వెంకటరమణ, సైపిరెడ్డి రమణ ఉన్నారు.

## అన్నదాన ట్రస్ట్‌కు రూ.లక్ష విరాళం

ప్రజాశక్తి - ఆత్రేయపురం

వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయ అన్నదాన ట్రస్ట్‌కు దాతలు రూ.లక్ష విరాళాన్ని అందజేశారు. సోమవారం ఆలమూరు గ్రామానికి చెందిన దాతలు వేత్స రవికుమార్, వేత్స శ్రీరామకృష్ణమూర్తి, కుటుంబ సభ్యులు స్వామిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయ డిసి నల్లం సూర్యచక్రధరరావుకు రూ.1 లక్ష 116 విరాళాన్ని అందజేశారు. తీర్థ ప్రసాదాలతోపాటు స్వామివారి చిత్రపటాన్ని దాతలకు డిసి అందజేశారు.

## సెప్టిక్ ట్యాంక్ వాహనాలకు దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి - ఆత్రేయపురం

సఫాయి కర్మచార వృత్తిలో ఉన్న నిరుద్యోగ యువతకు ఎన్ఎస్‌కెఎఫ్‌డిసి పథకం ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ వాహనాలకు రాయితీపై అందించేందుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఎంపిడిఒ బికెఎస్ఎస్. వెంకట్‌రామన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హతలు గల అభ్యర్థులు నేరుగా కాకినాడలో ప్రగతి భవనంలో జిల్లా కార్పొరేషన్ కార్యాలయంలో ఈనెల 30వ తేదీ లోపు స్వయంగా గాని లేదా పోస్టు ద్వారా గాని దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు.

## అతిగా మందుల వాడకం ప్రమాదకరం

ప్రజాశక్తి - అమలాపురం

వైద్యుని సలహా లేకుండా యాంటీబయోటిక్ మందులు వాడటం ప్రమాదకరమని కిమ్స్ డీన్ డాక్టర్ ఆనంద్ అన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ పిలుపు మేరకు కిమ్స్ హాస్పిటల్‌లో ఈ నెల 18 వ తేదీ నుంచి 24వ తేదీ వరకు 'యాంటీబయోటిక్ మందుల వాడకంపై అవగాహనా వారోత్సవాలు' జరుగుతున్నాయి. సోమవారం వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ యాంటిబయోటిక్ మందులు అనారోగ్య పరిస్థితులలో కొన్ని ప్రత్యేక బాక్టీరియాల నిర్మూలనకు, తద్వారా వ్యాధి నివారణకు నియమిత పద్ధతిలో ఉపయోగిస్తారని అన్నారు. కానీ ఇటీవల కాలంలో డాక్టర్ సలహా లేకుండా ప్రజలు నేరుగా మందుల షాపులో యాంటిబయోటిక్ మందులను కొని వాడడం జరుగుతోందన్నారు. దీని వల్ల వారి శరీరం యాంటీబయోటిక్ మందుకు స్పందించడం ఆగిపోయి భవిష్యత్తులో అనారోగ్యం వచ్చినప్పుడు మందులు పనిచేయని పరిస్థితి ఎదురౌతుందన్నారు. డాక్టర్ ఎన్.పద్మజ మాట్లాడుతూ డాక్టర్ సలహా లేకుండా యాంటీబయోటిక్ మందులు వాడడం, డాక్టర్ చెప్పినన్ని రోజులు పూర్తి డోస్ వాడకుండా, తక్కువ లేదా ఎక్కువ రోజులు వాడడం చేయరాదన్నారు.

## రుణాలకు 30 వరకూ గడువు

ప్రజాశక్తి- తాళ్లరేవు

ప్రభుత్వ ఇంటి స్థలం, నిర్మాణం కోసం దరఖాస్తు చేసుకునేవారికి ఈనెల 30వ తేదీ వరకు గడువు ఉందని సర్పంచుల సమాఖ్య మండల అధ్యక్షుడు, సుంకరపాలెం సర్పంచ్ టిల్లపూడి నాగేశ్వరరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థలం ఉన్న వారికి ఆర్థిక సహకారం, స్థలం లేనివారికి స్థలం ఇవ్వడంతో పాటు ఇంటి నిర్మాణానికి రుణం అందజేస్తామని తెలిపారు. సచివాలయంలో దరఖాస్తు చేసుకోవాలని నాగేశ్వరరావు అన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలుపుదల

ప్రజాశక్తి- తాళ్లరేవు, సామర్లకోట

మండలంలోని పలు ప్రాంతాల్లో మెయింటెనెన్స్ వర్క్ నిమిత్తం మంగళవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నట్లు విద్యుత్ శాఖ ఇఇ ఎన్.ఉదయ భాస్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. సీతారాంపురం, చినబొడ్డు, పెద బొడ్డు వెంకటాయ పాలెం, చినవలసల, పెదవలసల, లక్ష్మీపతిపురం, గాడిమొగ, భైరవపాలెం, తాళ్లరేవు గ్రామాల్లో నిలిపివేస్తామని తెలిపారు.

**సామర్లకోట** మండలంలోని అచ్చంపేటలో 33/11 కెవి కొత్త సబ్ స్టేషన్ ఏర్పాటు విద్యుత్ లైన్ ఏర్పాటులో భాగంగా మంగళవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకూ అచ్చంపేట, కొప్పవరం, పనసపాడుకు విద్యుత్ సరఫరా అంతరాయం కలుగుతుందని విద్యుత్ శాఖ ఇఇ ఎవిఎన్‌డిఎస్.ప్రభాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. 33/11 ఎవి.తిమ్మాపురం సబ్‌స్టేషన్ పరిధిలో అన్ని ఫీడర్స్‌కూ విద్యుత్ సరఫరా అంతరాయం ఏర్పడుతుందని ఆయన తెలిపారు.

**CHANGE OF NAME**

I, **RAYAPROLU NAGA LALITHA SIVA JYOTHI** (as per Aadhar Card) D/o Balaji Sastry Rayaprolu, resident of 15-2-10, Bapuji Nagar, Kovvur-534350, E.G.Dist, AP. have my Name incorrectly spelt as **NAGALALITHA SIVAJYOTHI** in my SSC / Intermediate mark sheet. The correct spelling of my name is **RAYAPROLU NAGA LALITHA SIVA JYOTHI** and should be considered so for all purposes and GAZETTE purpose.

ఓం నమో వెంకటేశాయ నమః

**దేవాదాయ ధర్మదాయ శాఖ**

**శ్రీ బాలబాలాజీ దేవస్థానం, అప్పనపల్లి**

మామిడికుదురు మండలం, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా

ఆర్.సి. నెం.బి5/195/2025, తేది.24-11-2025

**టెండరు ప్రకటన**

డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, మామిడికుదురు మండలం, అప్పనపల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీ బాలబాలాజీస్వామి వారి దేవస్థానము నందు ది. 30-12-2025 ముక్కోటి ఏకాదశి మరియు ది. 14-01-2026 భోగి పండుగ శ్రీ గోదాదేవి కళ్యాణం సందర్భముగా ది. 09-12-2025న ఈ క్రింది వాటికి సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.

| వ.నెం. | వివరము | తేదీలు |
|---|---|---|
| 1. | తాజా పువ్వులతో అలంకరణలు, విడిపువ్వులు, దండలు | 30-12-25 మరియు 14-01-26 |
| 2. | లైటింగ్ & సౌండ్ సిస్టం | 30-12-25 మరియు 14-01-26 |
| 3. | సాంస్కృతిక కార్యక్రమములు, నృత్య ప్రదర్శనలు, సాంప్రదాయ కళలు, వగైరాలు ఏర్పాటు చేయుటకు | 30-12-25 మరియు 14-01-26 |
| 4. | ఫోటోస్ మరియు వీడియో తీయుటకు | 30-12-25 మరియు 14-01-26 |
| 5. | దేవాలయ ప్రాంగణము నందు క్యూలైన్లు ఏర్పాటు చేయుటకు | 30-12-25 మరియు 14-01-26 |

**షరతులు:** 1. సదరు సీల్డు టెండర్లు శ్రీయుత కమిషనరు, దేవదాయ ధర్మదాయ శాఖ, ఏ.పీ., అమరావతి, గొల్లపూడి వారి ఆమోదపు ఉత్తర్వులకు లోబడి అనుమతించబడును. 2. సీల్డు టెండర్లలో పాల్గొనువారు ధరావత్తును కార్యనిర్వహణాధికారి, శ్రీ బాలబాలాజీ దేవస్థానం వారి పేరున ఏదేని జాతీయ బ్యాంకు నుండి డి.డి. తీసి టెండరుతో జతపరచవలెను. లేదా నగదును టెండర్ల సమయమున చెల్లించవలెను. సీల్డు టెండర్లు దాఖలు చేయు ఆఖరు తేది.09-12-2025 మ॥ 12.00 గంటల లోపు టెండరు బాక్సు నందు వేయవలెను. 3. టెండరు షెడ్యూల్ ది. 25-11-2025 తేదీ ఉదయం 10.00 గంటల నుండి ది. 09-12-2025 ఉదయం 11.00 గంటల వరకు దేవస్థానం కార్యాలయం నందు రూ. 500/-లు చెల్లించి పొందవచ్చును. 4. సీల్డు టెండర్లు అదేరోజు అనగా 09-12-2025 మ॥ 01.00లకు దేవస్థానం కార్యాలయం నందు టెండరుదారుల సమక్షములో తెరువబడును. 5. ఇతర షరతులు మరియు వివరములు కార్యాలయం పని వేళల యందు ఫోన్ నెం.08862-239562, 9491000720, 9652323999 ద్వారా తెలుసుకొనవచ్చును.

అప్పనపల్లి, ది.24-11-2025

**మొల్లేటి లక్ష్మీనారాయణ** (ఛైర్మన్ మరియు వంశపారంపర్య ధర్మకర్త)

**యమ్.సత్యనారాయణరాజు** సహాయ కమిషనరు మరియు కార్యనిర్వహణాధికారి

**పాస్‌పోర్టు పోయినది**

నరాల వీర వెంకట కిరణ్‌కుమార్, S/o. కోటేశ్వరరావు, డో.నెం. 40-1-15, కమ్యూనిటీ హాలు దగ్గర, మంగళవారపుపేట, రాజమండ్రి, తూ॥గో॥జిల్లాలో నివసిస్తున్న నాకు విశాఖపట్నం పాస్‌పోర్టు కార్యాలయం అధికారులు 1) **ది.27-07-2007 తేదీన G2919050**, 2) **ది. 22-06-2012వ తేదీన K5113192** నెంబర్లు గల 2 పాస్‌పోర్టులు నేను బ్యాగ్‌లో పెట్టుకొని **ది. 01-11-2025వ తేదీన** రాజమండ్రి రైల్వేస్టేషన్ నుండి నా ఇంటికి వెళ్ళుచుండగా మార్గం మధ్యలో పడిపోయినవి. ఎవరికైన దొరికిన ఎడల ఈక్రింది ఫోన్ నెంబరుకి తెలియపర్చవలసిందిగా కోరుచున్నాము.

**నరాల వీర వెంకట కిరణ్‌కుమార్**
**సెల్: 9704179243**

**పాస్‌పోర్టు పోయినది**

చాగల్లు మండలం, బ్రాహ్మణగూడెం గ్రామం, డో.నెం. 2-78, కాపురస్తురాలు, **బేతాల పుష్పలత భర్త: రాజు** అను నాయొక్క **పాస్‌పోర్టు** నెం.T0936683 ది.20-11-2025వ తేదీన పాస్‌పోర్టును జిరాక్స్ తీయించుకొని వెళుచుండగా బ్రాహ్మణగూడెం సెంటర్‌లో పడిపోయినది. కావున ఎవరికైనా దొరికినచో నాకు అందజేయగలరు. తగిన పారితోషకం ఇవ్వబడును.

**బేతాల పుష్పలత భర్త: రాజు**
**ఫోన్: 9356137431**

**In the Honourable Court of Principal District Judge at Vizianagaram**
**E.P.No. 411/2019 A.C. No. 876/2012**

**Between:-**
Sriram Transport Finance CompanyLtd. Rajamahendravaram Branch, represented by its recovery executive and G.P.A. Holder Vaddadi Vijay. **...Decree Holder**
AND
Dwarampudi Venkata Reddy and another **...Judgement Debtors**

**Notice to 2nd JDR**

2. Dwarampudi Satyanarayana Reddy, S/o. Veera Raghava Reddy, Hindu, Business, R/o. D.No. 54/7/30, Sheela Nagar, Addepalli Colony, Rajamahendravaram, East Godavari District.

Please take notice that, the decree holder filed the above executive petition under Order 21 Rule 64 C.P.C.Sale Notice The above matter stands posted to **09-12-2025** for the appearance of the 2nd JDR before the Honourable Court of the Principal District Judge at Vizianagaram. If you fail to appear in person or through an advocate before thd said Honourable court by **10.30 a.m. on 09-12-2025,** the above matter will be decided in your absence and exparte.

(By Order of the Hon'ble Court)
**M.SRINIVASA RAO**
Advocate for the petitioner
Vizianagaram, Cell: 9490898234

**In the Honourable Court of Principal District Judge at Vizianagaram**
**E.P.No. 413/2019 A.C. No. 854/2012**

**Between:-**
Sriram Transport Finance CompanyLtd.Rajamahendravaram Branch, represented by its recovery executive and G.P.A. Holder Vaddadi Vijay. **...Decree Holder**
AND
Dwarampudi Venkata Reddy and another **...Judgement Debtors**

**Notice to 2nd JDR**

2. Dwarampudi Satyanarayana Reddy, S/o. Veera Raghava Reddy, Hindu, Business, R/o. D.No. 54/7/30, Sheela Nagar, Addepalli Colony, Rajamahendravaram, East Godavari District.

Please take notice that, the decree holder filed the above executive petition under Order 21 Rule 64 C.P.C.Sale Notice The above matter stands posted to **09-12-2025** for the appearance of the 2nd JDR before the Honourable Court of the Principal District Judge at Vizianagaram. If you fail to appear in person or through an advocate before thd said Honourable court by **10.30 a.m. on 09-12-2025,** the above matter will be decided in your absence and exparte.

(By Order of the Hon'ble Court)
**M.SRINIVASA RAO**
Advocate for the petitioner
Vizianagaram, Cell: 9490898234

**In the Honourable Court of Principal District Judge at Vizianagaram**
**E.P.No. 412/2019 A.C. No. 858/2012**

**Between:-**
Sriram Transport Finance CompanyLtd. Rajamahendravaram Branch, represented by its recovery executive and G.P.A. Holder Vaddadi Vijay. **...Decree Holder**
AND
Dwarampudi Veera Raghava Reddy and another **...Judgement Debtors**

**Notice to 2nd JDR**

2. Dwarampudi Satyanarayana Reddy, S/o. Veera Raghava Reddy, Hindu, Business, R/o. D.No. 54/7/30, Sheela Nagar, Addepalli Colony, Rajamahendravaram, East Godavari District.

Please take notice that, the decree holder filed the above executive petition under Order 21 Rule 64 C.P.C.Sale Notice The above matter stands posted to **09-12-2025** for the appearance of the 2nd JDR before the Honourable Court of the Principal District Judge at Vizianagaram. If you fail to appear in person or through an advocate before thd said Honourable court by **10.30 a.m. on 09-12-2025,** the above matter will be decided in your absence and exparte.

(By Order of the Hon'ble Court)
**M.SRINIVASA RAO**
Advocate for the petitioner
Vizianagaram, Cell: 9490898234

**In the Honourable Court of Principal District Judge at Vizianagaram**
**E.P.No. 414/2019 A.C. No. 867/2012**

**Between:-**
Sriram Transport Finance CompanyLtd. Rajamahendravaram Branch, represented by its recovery executive and G.P.A. Holder Vaddadi Vijay. **...Decree Holder**
AND
Dwarampudi Satyanarayana Reddy and another **...Judgement Debtors**

**Notice to 1st JDR**

1. Dwarampudi Satyanarayana Reddy, S/o. Veera Raghava Reddy, Hindu, Business, R/o. D.No. 54/7/30, Sheela Nagar, Addepalli Colony, Rajamahendravaram, East Godavari District.

Please take notice that, the decree holder filed the above executive petition under Order 21 Rule 64 C.P.C.Sale Notice The above matter stands posted to **09-12-2025** for the appearance of the 1st JDR before the Honourable Court of the Principal District Judge at Vizianagaram. If you fail to appear in person or through an advocate before thd said Honourable court by **10.30 a.m. on 09-12-2025,** the above matter will be decided in your absence and exparte.

(By Order of the Hon'ble Court)
**M.SRINIVASA RAO**
Advocate for the petitioner
Vizianagaram, Cell: 9490898234

**మహారాజశ్రీ 3వ అదనపు జిల్లా జడ్జివారి కోర్టు : కాకినాడ**
**O.S.No. 21/2020**

Between :
**అంకాల సర్వే విజయకుమార్, వగైరా** ...ప్లయింటిఫ్స్
మరియు
**పట్టా సత్తిబాబు, వగైరా,** ... డిఫెండెంట్స్

**D4 - చింతల పర్నిక,** D/o. లేటు చిరంజీవి, స్టూడెంట్, డోర్.నెం.2-58-3, శాంతినగర్, కాకినాడ

పైన తెలిపిన దావాలో మీరు 4వ డిఫెండెంట్ అయ్యివున్నారు. శ్రీ కోర్టు వారి ద్వారా మీకు ఎన్నిసార్లు సమన్లు పంపినను తీసుకోకుండా కాలయాపన చేయుచున్నారు. పైన దావా **ది.05-12-2025 సం॥రం** తేదీన వాయిదా అయ్యివున్నది, కావున పై తేదీన పైన తెలిపిన కోర్టులో **ఉదయంగం. 10-30 ని॥లకు** హాజరై మీ అక్షేపణలు తెలియపరచు కోవలెను. లేని యెడల పై దావా మీ పరోక్షమున తీర్మానము చేయబడుననియు ఇందుమూలముగా తెలియపరచడమైనది.

|| By Court Order ||

**కాకర వెంకటేశ్వరరావు,** అడ్వకేట్
#12-1-40, జవహర్ వీధి, కాకినాడ.
Ph: 0884-2367503, Cell: 9848314081

**వేలం ప్రకటన**

**మహారాజశ్రీ కాకినాడ 5వ అదనపు జూనియరు సివిలు జడ్జి వారి కోర్టులో**

**E.P. No. 112/2022 in O.S. No. 739/2020**

*Between:*
నందికోళ్ల రాంబాబు **...DHr**
AND
కోసూరి వెంకట సోభనాద్రిచార్యులు **...JDr**

పై నెంబరు అమలు గ్రంథములో DHr కి రావలసిన డిక్రీ బాకీ వసూలు నిమిత్తం JDr తాలూకు షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని కోర్టు వారి యిస్తిహారు షరతులకు లోబడి **ది. 08-12-2025 తేదీ ఉదయం గం॥ 10.30 ని॥ నుండి వేలం కాబడును.** ఆసక్తి గలవారు పై కోర్టు వారి ఎదుట హాజరయి పాడుకొనవచ్చును. వివరముల కొరకు పై శ్రీ కోర్టు నజారత్ నందు గాని, DHr అడ్వకేట్ గారి ఆఫీసు నందు గాని తెలుసుకొనవలెను.

**షెడ్యూలు**

**అయిటం నెం-1:** పూర్వం తూర్పుగోదావరి జిల్లా, ప్రస్తుతం కాకినాడ జిల్లా, కాజులూరు మండలం, తాళ్లరేవు సబురిజిస్ట్రారులో చేరిన కుయ్యేరు పంచాయితీ ఏరియా, కుయ్యేరు గ్రామం, 5వ బ్లాకు డోరు నెం. 5-131 పెంకుటి యిల్లు దక్షిణం వైపు భాగంకు హద్దులు.

**తూర్పు:** 33'-00 అడుగులు - నందికోళ్ల శ్రీను గారి తాలూకు యింటి గోడ. **పడమర:** 33'-00 అడుగులు - 2వ ప్రతి కొంత మేర, 3 అడుగుల రోడ్డు కొంత మేర. **ఉత్తరం:** 38'-00 అడుగులు - బి మార్కుగల యింటి వాటా. **దక్షిణం:** 38'-00 అడుగులు - వేణుగోపాలస్వామి గుడి గోడ.

సదరు హద్దులు మధ్యస్థమైన *139.33* చ॥గ॥ లేక *117.04* మీటర్లలో గల బంగ్లా యిల్లు, యావత్తు యాజిమెంటు హక్కులు, తలుపులు, ద్వారబంధములు, కిటికీలు, ఎలక్ట్రికల్ ఫిటింగులు వగైరాలతో...

**అయిటం నెం-2:** పూర్వం తూర్పుగోదావరి జిల్లా, ప్రస్తుతం కాకినాడ జిల్లా, కాజులూరు మండలం, తాళ్లరేవు సబురిజిస్ట్రారులో చేరిన కుయ్యేరు పంచాయితీ ఏరియా, కుయ్యేరు గ్రామం తాలూకు 5వ బ్లాకు డోరు నెం. 5-131 పెంకుటి యిల్లు పడమర వైపు భాగంకు హద్దులు.

**తూర్పు:** 13'-00 అడుగులు - బి మార్కు షెరు కొంత, 2వ ప్రతి తాలూకు డాబా యింటి పోర్షు. **పడమర:** 13'-00 అడుగులు - పంచాయితీ ఆర్‌సిసి సిమెంటు రోడ్డు. **ఉత్తరం:** 17'-00 అడుగులు - 3 అడుగుల జాయింటు దారి మార్గం. **దక్షిణం:** 17'-00 అడుగులు - కమ్యూనిటీ హాలు.

సదరు హద్దులు మధ్యస్థమైన 24.55 చ॥గ॥ లేక 20.62 మీటర్ల స్థలం, ఆర్‌సిసి డాబాలో భాగం, తలుపులు, ద్వార బంధములు, కిటికీలు, ఎలక్ట్రికల్ ఫిటింగులు, యావత్తు యాజిమెంటు హక్కులతో సహా.

***DHr Value: Rs. 10,00,000/-***
***Amin Value: Rs. 11,14,640/-***
***JDr Value: not given***

**ఆర్.ఎస్.కృష్ణారావు**
**పి.శ్రీనివాసరావు**
అడ్వకేట్లు, కాకినాడ
కాకినాడ
24-11-2025 సెల్:8008512207